జన్మదిన కథల పోటీలో సాధారణ ప్రచురణ కథ




# అడపం మేల్కొంది!

తుమ్మల రామకృష్ణ

మొగిలవ్వ మంచితనం, మొగిలవ్వ పనితనం చూసి చుట్టు పక్కల గ్రామాల్లోని రైతులు "మొగిలవ్వ మంగల కులంలో పుట్టాల్సినోడు కాదు" అంటారు. తండ్రి చనిపోయిన దగ్గర నుంచి మొగిలవ్వ జీవితంలోని కష్టాన్నంతా చవి చూశాడు. అనకప మనకప మొగిలవ్వకి జీవితమే నేర్పింది.

మొగిలవ్వ తన ప్రమేయం లేకుండా సంక్రమించిన కులవృత్తిని దైవంగా భావించాడు. ఆ వృత్తి కూడా లేకుండా ఉండుంటే కూలి నాలి చేసి బతకాల్సిందే. కూలి చెయ్యడం కంటే తన వృత్తి కష్టమేమీ కాదు. ఎటొచ్చి రైతులతో వ్యవహారం కత్తి మీద సాము. మంచిగా పిలిచి పని చేయించుకునే వాళ్లుంటారు. 'ఒరే, అరే రారా, పోరా' అనేవాళ్లూ ఉంటారు. ఎవర్నీ నొప్పించకుండా తాను నొప్పి పడకుండా వృత్తిని నిర్వహించడం కష్టమే. కష్టమని వొదులుకుంటే బతకడం కష్టం. అందువల్లే మొగిలవ్వ తాత ముత్తాతల దగ్గర నుంచి పనిచేస్తూ వస్తున్న రెండు పల్లెల్ని విడిచి పెట్టుకోలేదు.

పేరుకే రెండు పల్లెలు. రెండూ కలిసే ఉంటాయి. రెండు పల్లెల్ని కలిపితే నూరిండ్లకు లోపే ఉంటాయి. అన్నిండ్లలోకి అయినాతి ఇండ్లు పదిండ్లే. ఆ పదిండ్ల కోసం నూరిండ్ల పని చెయ్యక తప్పదు.

రోజూ మొగిలవ్వ నిద్దర్లేచి ముఖం కడుక్కొని సద్ది తాగి, అడపం సంకకు తగిలించుకొని, గోతం పట్ట మడిచి భుజాన వేసుకుని పల్లెకి బయలుదేరుతాడు. పల్లెలో ముందుగా బ్రాహ్మలిండ్లలో పని చూసుకుని వాళ్లిచ్చిన కాఫీ నీళ్లు గొంతులో పోసుకుని వీధిలో కొస్తాడు.

వీధిలో నాలు గ్గొందులు కల్సేచోట పెద్ద చింతమానుంది. అది మొగిలవ్వ కోసమే అక్కడ ఉన్నట్లుంది. మొగిలవ్వ చింతమాను మొదిట్లో ఉన్న చెత్త చెదారం కాలితో ప్రక్కకు తోసేసి గోతంపట్ట క్రిందేసుకుని అడపం ప్రక్కన పెట్టుకుని కూనుంటాడు. ముందుగా వొచ్చిన పిల్లోణ్ణి పురమాయించి నీళ్లు తెప్పించుకుంటాడు. అడపం తెరిచి నూర్రాయి చేతి కెత్తుకుని ఒక బొట్టు టెంకాయ సమురు దాని మీద ఇదిలిస్తాడు. మడువు కత్తిని బయటికి తీసి మిలమిలా మెరిసేటట్లు నూరుకుంటాడు.

కత్తిని తీడు బిల్ల మీద పటకూ పటకూ అని తీడుకుంటాడు. చివరగా ఎడమచేయి అరిచేయి మీద పరా పరా అంటూ కుడిచేయి చూపుడు వేలు, బొటన వేలు మధ్య, చిటికన వేలు సందున ఇరికించి పట్టుకున్న కత్తిని నేర్పుగా త్రిప్పుతాడు.

మొగిలవ్వ కత్తి నూరడం కత్తిని తీడడం, త్రిప్పటం అక్కడ చేరిన పిల్లలకి ఎంతో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలిగిస్తుంది. ఆ క్షణం

పిల్లలు ఊపిరి బిగపట్టుకుని కత్తిని అటూ ఇటూ త్రిప్పేటప్పుడు మొగిలవ్వ చెయ్యి ఎక్కడ తెగుతుందోని తదేకంగా చూస్తుంటారు.

మొగిలవ్వ కత్తి నూరడం పూర్తి అయ్యాక కత్తి, కత్తెర, దువ్వెన అన్ని కుడి చెయ్యి వాటంగా ఎత్తి పెట్టుకుంటాడు. చేతులు శుభ్రంగా తట్టేసుకుని మెల్లగా రొమ్ము జేబులోని వక్కాకు తిత్తి బయటికి తీస్తాడు. తిత్తిలోంచి వక్క చేతి కెత్తుకుని నోటి దగ్గర పెట్టి ఊది నోట్లో వేసుకుంటాడు. వక్క నములుకుంటూ ఆకు మీద సున్నం రాసి మడిచి నోట్లో పెట్టుకుంటాడు. కసాబిసామని నముల్తూనే తిత్తిలోంచి అరపిడికెడు దుగ్గు ఎత్తుకుని అరచేతిలో పోసుకుని తాల్చి నోట్లో పోసుకుంటాడు. నోట్లో ఊరిన ఎంగిలి వక్కకు ఉమిసి దుమ్ముతోస్తాడు. వక్కాకు బుగ్గకు తోసుకుంటాడు. ఇక చూడు - నా సామి రంగా! ఎత్తిన కత్తి దించకుండా ఎండ నెత్తి మీద కొచ్చేంతవరకు అలుపు సొలుపు లేకుండా గెడ్డాలు గీస్తాడు. జుట్లు కత్తిరించి పోస్తాడు. ఎలుగుబంట్లులా తన దగ్గర కొచ్చిన వాళ్లను, నున్నగా ముద్దొచ్చేట్లు చేసి పంపిస్తాడు.


మొగిలవ్వ మాదిరి గాటు పడకుండా గడ్డం గీసే మొనగాడు ఆ ఇలాకాలో లేడు. మొగిలవ్వ గడ్డం గీస్తా ఉంటే ఒక రిద్దరు నిద్దరపోయారుట. తలవాటం చూసి క్రాపు చేయడంలో చుట్టు ప్రక్కల గ్రామాల్లో మొగిలవ్వతో పోటీకి ఎవరూ రారు. కోడి కత్తిలా మీసం పెట్టాలంటే మొగిలవ్వ పెట్టాల్సిందే! చేతి గోళ్లుగాని, కాలిగోళ్లుగాని మొగిలవ్వలా మరొకరు తియ్యలేరు. కాలిలో ముల్లు గుచ్చుకుంటే ముల్లు బాధ తెలీకుండా మహా నేర్పుగా తీయడం మొగిలవ్వకే చేతనవుతుంది.

అందువల్ల మొగిలవ్వకి తన మీద, తన పని మీద నమ్మకం ఎక్కువ. కష్టపడితే ఏ పనైనా చెయ్యెచ్చు నంటాడు కూడా.

మొగిలవ్వ మంచితనం చూసే మంగల రామన్న మొగిలవ్వకి తన బిడ్డ సరోజ నిచ్చి పెళ్లి చేశాడు. ఉండడానికి గుడిసింటికి బదులు అడ్డపిల్లు బోదతో కప్పి ఇచ్చాడు. రామన్నకి సరోజ ఒక్కతే కూతురు కావడం వల్ల రామన్న అనంతరం ఉన్న ఇరవై గుంటలు మడి ఎకరా చేను సరోజ మొగిలవ్వలకే దక్కింది. సరోజ తల్లి భారం కూడా మొగిలవ్వే తీసుకున్నాడు.

ఇప్పుడు మొగిలవ్వ కుల వృత్తి చూసుకుంటూ సేద్యంలోకి కాలు పెట్టాడు. మొగిలవ్వ పని రెండు రకాలుగా పెరిగింది. చినుగు చిత్రా పడినప్పుడు కయ్యి, చేను దున్నుకోవాల. పల్లెలో ఎవరికీ ఇబ్బంది కలగకుండా వృత్తి చేసుకోవాల.

పల్లె అంతటికీ నరసయ్య మిడితేరిన మనిషిలా మొగిలవ్వకి కనిపిస్తాడు. పల్లెలో భూమి బుట్ర విషయంలో నరసయ్యదే పైచేయి. తోట, దొడ్డి, మడి, చేను అంతా యాభై ఎకరా లుండచ్చు. ఉమ్మడి కుటుంబం. నలుగురు అన్నలదమ్ముళ్లు. ఇంటి నిండుకూ బిడ్డలే. ఇద్దరికి మేరిచ్చి ఇంటిల్లిపాదికి పన్జేయ మంటాడు. తిరివం సరివం మామూల్లే దంటాడు. చావు మేళంకు అయిదు రూపాయలే ఇస్తాడు. సమర్త మేళానికి తిండి పెట్టి అయిదు రూపాయ లిస్తాడు. చాకలోళ్లతో, మాలోళ్లతో, మాది గోళ్లతో నరసయ్యకి ఎప్పుడూ తగువే. నెత్తి నేసుకొనేంత ఉన్నా ఎంగిలి చేత్తో కాకిని తోలడు. అందురూ నరసయ్య చెప్పినట్లు వినాల్సిందే. లేకుంటే ఊరి మద్దిస్తం పెట్టి




నలుగుర్ని తన వైపు తిప్పుకుని పనిబాట్లోళ్లదే తప్పని తేల్చి 'దండగ' కట్ట మంటాడు.

నరసయ్యకి ఎదురు తిరిగే ధైర్యం ఎవరికీ లేదు. గోచీ, మొలతాడు లేనివాళ్లు ఎదురు తిరిగి చెయ్యగలిగేదేముంది? కాలం నరసయ్యకు అనుకూలంగానే సాగిపోతూ ఉంది.

చావుకి, సమర్తకి ఇంటి పనోనికి చెప్పి పని చేయించుకున్న నరసయ్య, కూతురి పెళ్లికి సింగిరిగుంట నుంచి బ్యాండు మేళం పిలిపించుకున్నాడు. ఇంటి పనోడు ఉండాడని కూడా తల్చుకోలేదు. "అదేంది సామి ఇట్లా చేస్తివి" అని మొగిలవ్వ అడిగితే "ఆడోళ్లు బ్యాండు మేళమే కావాలన్నార్రా న న్నేం చేయమంటావు" అని మొండి చెయ్యి చూపించాడు. అప్పట్నుంచి మొగిలవ్వకి నరసయ్య మొగం చూడా లనిపించలేదు.

*** *** ***

**లే**క లేక నాలుగు చినుకులు పడినాయి. మట్టి పెళ్ల కూడా సరిగ్గా నానినట్టు లేదు. వీధుల్లో సందడి ఎక్కువైంది. ఎద్దులకు ముక్కుతాళ్లు, మెడతాళ్లు సరిచేసే వాళ్లు మడకతాడు పనకం, జిల్లా గెట్టి గుండాయో, లేదోనని తడిమి చూసేవాళ్లు, ఊడిపోయిన మడక్కారు బిగ్గొట్టే వాళ్లూ ఎవురి పనిలో వాళ్లు మునిగున్నారు.

ఊళ్లో ముందుగా మల్లప్పోళ్ల మడక సాగబారితేగాని ఇంకోరి మడక సాగబారదు. రెండు మూడు తరాలగా మల్లప్పోళ్లే ముందుగా మడక కడతారు. మల్లప్పోళ్ల మడక ముందుగా భూమిని దున్నిందంటే ఆ సంవత్సరం వానకు, పంటకు కొదవుండదు. అదంతా ఓ నమ్మకం. అందువల్లే ఆనవాయితీగా మల్లప్పోళ్ల మడకే ముందుగా సాగబారుతుంది.

ఊళ్లోని వాళ్లంతా మల్లప్పోళ్ల ఇంటివైపే చూపు నిలుపున్నారు.

పేడతట్ట దిబ్బలో యేసి తట్ట కంటుకున్న పేడను దిబ్బగడ్డన అదరగొట్టి కాలీ తట్ట నడుం మీద పెట్టి ఎడం చెయ్యి మోచేతిని తట్టలోకి పెట్టుకుని, రాత్రి కొంగులో ముడేసుకున్న వక్క ఆకు తీసి నోట్లో బెట్టుకుని నములుకుంటూ 'సుబ్బక్క' చింత తోపులోంచి ఎగబడి వస్తావుంది.

సుబ్బక్కకు వీధిలోని మనుమల్ని చూసి సంతోషం ఎక్కువై అక్కడే నిలబడిపోయింది.

"ఏం సుబ్బక్కా నిలబడిపోతివి."

"ఏమీ లేదు మొగిలన్నా... నాలుగు చినుకులు పడితే ఊ రెంత కలకల లాడుతోందో చూడు..."

"అంతే గదక్కా! పను బాట్లోళ్లు ఉన్న జానెడో మూరడో దున్నుకోవాలని ఆత్రపడతారు. మల్లప్పోళ్ల మడక సాగబారలేదని అందురూ ఎదురు చూస్తా ఉండారు.."

"ఏందేంది... పొద్దు పొడక ముందే మల్లప్ప అల్లుడు మడక కాడి మాను భుజాన పెట్టుకుని ఎద్దులు తోలుకుని పొయ్యినాడు. ఇయ్యాలకు రెండు కొండ్రిలు దున్నింటాడు పొండి.. పొండి..."

సుబ్బక్క పురమాయింపు విని వీధిలోని వాళ్లు ఒక్కొక్కరే మడక కాడిమాను భుజాన పెట్టుకుని ఎద్దుల్ని అదిలిచ్చుకుంటూ వెళ్లిపోయారు.

చెరువు కింద కోలు దేలినట్లుంది.

ఎక్కడ చూసినా చే... చే... టిర్... టిర్... అనే మాట్లే వినబడుతున్నాయి.

"దాపటెద్దును ఎగదోల్రా గడ్డిపోతాది."

"వలప టెద్దును బాగా తాడు బిగేసుకో."

"పైపైన దున్ను... పెళ్లలు లేస్తాయి."

కొత్తగా మేడి పట్టిన పిలకాయలకి పెద్దోళ్లు చెపుతున్నారు.

కొత్తగా మడక గట్టిన గిత్తలు అనుకేసుకుంటుండాయి.

"దొంగ నాయాలి గొడ్డు ముక్కులు బిగబట్టరా."

"ముక్కుల్లో నీళ్లు పొయ్యి అదే లేస్తుంది."


ఆ మాటలకి మొగిలవ్వ నవ్వకుండా ఉండలేకపోయాడు. మొగిలవ్వ చెయ్యెత్తు మనిషి కాకపోయినా పొడుగాటి మనిషే. పై గుడ్డ తలకు చుట్టుకుని, గోచీ బిగ్గట్టి, మేడి అదింపట్టుకుని ఎద్దుల్ని అధిలిస్తా ఉండాడు.

పొద్దున్న ఎండ చురుగ్గా తగులుతూ ఉంది.

"ఒకే! చిన్నోడా! సు వ్వట్లా కానగ బెట్టు కింద కెళ్లి కూర్చోరా. ఎండగా ఉంది."

"లేదులే నాయనా! అద్దో చూడు ఈ మట్టి పెళ్లలో ఎంత పెద్ద ఎర్ర ఉందో..." చేత్తో ఎర్రని లాగి చూపించాడు నర్సింహులు.

మొగిలవ్వ కొడుకును మంగలపని చెయ్యడానికి పల్లెకి వెళ్లినప్పుడు వెంట బెట్టుకుని పోకపోయినా మడి కయ్యకాటికి వెంట తెచ్చుకుంటున్నాడు. వానికి మడక కట్టడం నేర్పుతున్నాడు. ఒక్కోసారి మేడి పట్టుకోమని తను పక్క నుండి ఎద్దుల్ని అదిలించి అవి ఇటూ అటూ పోతే "తాళ్లు బిగేయిరా తిక్క నా కొడకా" అంటున్నాడు. నరసింహులు ఎద్దులు అదిలిచ్చడం, మడకతాల పట్టలేక అటు ఇటు




సాల్లో అడుగులు వేయడం చూసి మురిసిపోతుండాడు మొగిలవ్వ.

"అద్దో మీ యమ్మ వస్తావుంది చూడ్రా."

"నద్ది కూడా తెస్తావుంది నాయనా."

నరోజనమ్మ నద్ది దుత్తతో కానుగు చెట్టు కింది కొచ్చి నిలబడింది. నరిసింహులు వరిగెత్తుకుంటూ వెళ్లి "అమ్మా... అమ్మా... నేను మడక దున్నినానే" అన్నాడు.

నరోజనమ్మ కొడుకు తలను నిమిరి ముద్దు పెట్టుకుంది.

మొగిలవ్వ ఎద్దుల తాళ్లు మేడికి బిర్రుగా కట్టి, మడక నిలిపి చెట్టు నీడ కొచ్చాడు. తలగుడ్డ విప్పి ముఖానికి వట్టిన చెమట తుడుచుకున్నాడు. పై గుడ్డనే కిందేనుకుని కూచున్నాడు.

నరోజనమ్మ నద్ది ముంత మొగిలవ్వ చేతి కందించింది. మర్రాకులో పెట్ట కొచ్చిన ఊరిబిండి వక్కన పెట్టింది.

మొగిలవ్వ రెండు గుక్కలు తాగి, చూవుడు వేలుతో ఊరిబిండి తీసి నాలుక్కి రానుకున్నాడు. ఊరిబిండి కరుగ్గా ఉంది.

"ఒరే అబ్బా నువ్వూ తాగరా..." ముంత నరసింహులు చేతి కిచ్చాడు మొగిలవ్వ.

"దండిగా ఉంది నువ్వు అంతా తాగేసి నాలుగు గుక్కలు మిగుల్చు నాయనా."

నరసింహులు వక్కనే పోతున్న గండ్ర చీమని వుల్లతో కదువుతూ చెప్పాడు.

మొగిలవ్వ ముంత చేతి కెత్తుకుని మూతి దగ్గర పెట్టుకున్నాడు.

"నరనయ్యగోరు వన్జేనుకోను రమ్మన్నారంట" నరోజనమ్మ చిన్నగా గొనిగినట్లు చెప్పింది.

"ఏందేంది... బాగా ఇనిపించేటట్లు చెప్పు" వినుగ్గా అన్నాడు మొగిలవ్వ.

"తలారి ము నెవ్వతో చెప్పింపినాడు. నరనయ్యగోరు ఎక్కడో ఊరికి పోవాలంట. అర్జంటుగా రమ్మన్నాడంట. వన్జేనుకోవాలంట."

"ఉండే నా కొడుకులు కేం వూర్లు తిరుగుతారు దేశాలు యేలతారు. జానెడో మూరడో చినుకులు వడినవ్వుడు ఈ మంగల నా కొడుకు దున్నుకుంటుంటాడు, వాడు సేద్యం వని యాల చేనుకోవాలని వని పాదు చెయ్యడానికే చెప్పి వంపింటాడు."

"ఊరికే ఎందు కట్ల నోరు పారేనుకుంటావు."

"పారేనుకోక చావమంటావా."

"ఇవ్వుడు ఏమైందని."

"ఏం కావాల... ఈ పొద్దు దున్నకపోతే మళ్లీ చినుకులు వడేంతవరకు ఎదురు చూడాల్సిందే. వాళ్లకేమి ట్రాక్టర్లు ఉండాయి. ఎబ్బుడైనా దున్నుకుంటారు. మన బతుకులు అట్లా కాదే."

"నర్లే... పోయి ఆయవ్వ వరకైనా చేసొచ్చి మాపిటి మడక కట్టుకోరాదా!"

"వల్లెలోకి అంటూ అడుగుపెడితే ఒకరికి వన్జేసి రావడం కుదురుతుందా.. కుదరదు... మంగలోణ్ణి చూస్తే అందురూ గడ్డాలు చేత్తో తడుముకుంటూ వస్తారు. మొక్క మొలవ కూడదు. ఇచ్చే దాంట్లో వనలేకపోయినా గిచ్చాటం మాత్రం తక్కువలేదు."

"అంత కష్టంగా ఉంటే వల్లె వని మానేసి కయ్య చేను దున్నుకొనే బతగ్గూడదా."

"అదే ఆలోచిస్తున్నా."

"పిల్లోణ్ణి పిల్చుకొని నువ్వు వదా... మడక ఇవ్వుకుని వస్తాం."

*** *** ***

మొగిలవ్వ అడవం నంకనేనుకుని వల్లె ముఖం వట్టాడు. అడుగులతో పాటు ఆలోచనలు. తండ్రి, తాతల కాలం కళ్ల ముందు తిరుగాడుతోంది.

"మా నాయన కాలంలో రైతులే మేరగింజలతోపాటు తిరివం నరివం దండిగా పెట్టేవాళ్లు. నాకు బుద్ధి తెల్సింది మొదలు చీకాయ, చింతకాయ, బెల్లం వంటివి అంగిట్లో కొనింది లేదు. నంవత్సరానికంతా అవే నరిపొయ్యేవి. పిడికెడుతో పిడికెడు తిరివం ఎవరూ పెట్టడం లేదు. ఎవ్వుడో ఇన్తున్న మేర వదారు సేర్లు వొడ్లు తవ్వ ఏమీ లేదు. ఎన్ని మారిన మేర మారలేదు. వనెక్కువ ఆదాయం తక్కువ.

"అందులోనూ పాదు కాలం వొచ్చింది. కమ్మోళ్ల ఆడోళ్లు నాలుగు దుడ్లు కొంగున ముడేయడం చూసి ఎబ్బుడు గడవ దిగని రెడ్డో రాడోళ్లు కూడా కొంగులు ఎగ్గట్టి వండించింది తట్టల్లో కెత్తుకుని నంతలో కొచ్చి కువ్వలు పెట్టి కూనుంటా ఉండారు.

దుడ్లు మొగం చూడ మరిగినాక వనిబాట్లోళ్ల మొగాలు ఎవురు మాత్రం చూస్తారు."

"ఏమిరా మొగిలిగా! మా మొగాలు చూడ్డమే కరువైపోయ."

మొగిలవ్వ గతాన్ని వర్తమానాన్ని బేరీజు వేసి నెమరేనుకుంటుండగా నరనయ్య గొంతు వినిపించింది.

"మనింటి కాడికే వస్తావుండా సామి - మొన్న వొచ్చి వల్లిలో వన్జేసిపోయినా. మీ సేద్దిగాన్ని అడిగితే అడివిలో చేనికాటికి పోయిండావని చెప్పె. అందుకని ఈ వూట మనింటి కాటికే వస్తావుండాను."

"వస్తావుండావురా... రాలేదని చెప్పలా... ఇంతకుముందు మీ నాయనకి మా వల్లె ఆధారం. ఇబ్బుడు నువ్వు స్వంతసేద్దిం చెట్టూ చూసుకుని ఎబ్బుడో నీకు బిడు వున్నప్పుడు వస్తావు. నువ్వు ఎవ్వుడు వస్తావాని మేము ఎదురుచూస్తూ ఉండాల. పైగా ను వ్వేమీ ఈ ఊర్లో ఉండేవాడివి కాదు. మాకు అనరం వడినవ్వుడు ఎవుర్తోనో ఒకర్తో చెప్పి వంపాల."

నరనయ్య ఎందు కట్లా మాట్లాడతా ఉండాడో మొగిలవ్వకు అర్థం కావడం లేదు. కడువులో ఏదో పెట్టుకుని మాట్లాడతా ఉండా డనేది మాత్రం తెలస్తా ఉంది.

"నరే సామి మీ రనాల మే మినాల. కాదనుకుంటే ఒక రోజుతో పొయ్యేదా! ముక్కున్నంతకాలం వడిశె ముంటాది. ఏదీ పిల్లోణ్ణి పిల్చి నీళ్లు తెప్పించు."

"ఇబ్బు దేమి గెడ్డం మాసింట్లేదులే. మొన్న నారాయిణ్ణి రమ్మంటే వచ్చి గెడ్డం గీకిపోయ."

"అదేంది సామి ఇంటి వనోడుండగా..."

"వాడికి ఏ ఆదరవా లేదంట. ఉండమంటే ఊర్లోనే గుడిసేనుకుని ఉంటాడంట..."

వ్యవహారం చాలా దూరం పోయినట్లుంది.

"ఏంది సామి! తిక్క తిక్కగా మాట్లాడతా ఉండారు? నే నుండగా వా డెట్లా వస్తాడు?"

"ఇదేం నీ యబ్బ సొత్తురా?"

"నా యబ్బ సొత్తే..."

"నాకే ఎదురుతిరిగి మాట్లాడతావా నా కొడకా? ఇంటింటి కూడు, కూర తిని నీకు పొగురు వట్టిందిరా?"

మొగిలవ్వకు కోవం నసాలాని కెక్కింది.

"మా చేతుల కష్టమే తింటా ఉండాం. మాటలుకొంచెం చూసుకుని మాట్లాడండి. ఎవురూ మీ చేతి గెంజి తాగి బతకడం లేదు."

"నీది కాదురా తవ్వు. ఇరవై గుంటల మడి ఎకరా చేను చూసేనరికి నీకు కండ్లు పైకెక్కినాయి."

"ఎవురికి ఎక్కిండేది తెలస్తానే ఉంది."

"రేవు పొద్దున్నే నేనే నారాయిణ్ణి పిల్చి కొచ్చి గుడిసే సిచ్చి వల్లిలో పెడతా... నా కొడకా... నీకు అవ్వటికిగాని పొగురనగదు."

"యో... నారాయిణ్ణి గాకుంటే వాడి నాయిణ్ణి పిల్చుకొచ్చి పెట్టుకో... నాలుగు చినుకులు వడితే నీకు తెగే మడక నాకూ తెగుతుంది."

వినురుగా మొగిలవ్వ నంక నున్న అడవం నంచి తీసి వక్కనే ఉన్న కాలవలోకి నత్తువ కొద్దీ విసిరేశాడు. మొగిలవ్వ, నరనయ్య మాటలకి గుమికూడిన నలుగురూ అవాక్కయి చూస్తూనే ఉన్నారు.

O

## బుద్ధి

"రాజకీయ నాయకులకు మంచి బుద్ధి ఎవ్వుడు వస్తుంది?'

"ఎన్నికల్లో ఓడిన తర్వాత."

చాగావురం నాగేశ్వరరావు [గద్వాల్]